ప్రకాశం జిల్లా తేది:21.10.2024

ప్రకాశం జిల్లాలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణ, పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన మంత్రి గారు, జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు.

ప్రజల ప్రాణ, మాన, ధన రక్షణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టే పోలీసులకు నమస్సుమాంజలులు తెలిపిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ డాక్టర్ శ్రీ డోలా వీరాంజనేయులు గారు

దేశ భద్రత, ప్రజా రక్షణకై పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయం...నిత్య స్ఫూర్తిదాయకం:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపియస్ గారు

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద గౌరవ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయం & గ్రామ వాలంటీర్ శాఖా మంత్రివర్యులు శ్రీ డాక్టర్ శ్రీ డోలా వీరాంజనేయులు గారు, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీమతి A.భారతి గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సరియా IAS గారు, ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపియస్ గారు, 3వ అదనపు జడ్జి శ్రీ డి.రాములు గారు, 7వ అదనపు జడ్జి శ్రీ రాజా వెంకటాద్రి గారు, 8 వ అదనపు జడ్జి శ్రీ డి.అమన్ రాజాగారు, DLSA జడ్జి శ్రీ శ్యామ్ బాబు గారు, ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాడ సుజాత,
రాష్ట్ర 20 సూత్రాలు ప్రోగ్రాం ఛైర్మన్ లంకా దినకర్ గారు మరియు పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు.

దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి గారు చెప్పారు. దేశ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేసేలా పోలీసులను వెన్నుతట్టి ప్రోత్సహించి ఈ విధుల నిర్వహణ కోసం పంపిన కుటుంబ సభ్యులకు ప్రత్యేకముగా ఆయన నమస్కరించారు. వ్యక్తిగత జీవితం కంటే దేశ రక్షణకు, ప్రజల రక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పోలీసులు చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని మంత్రి గారు అన్నారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి గారు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భముగా అందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నదని, 1959 వ సంవత్సరము అక్టోబరు 21వ తేదిన జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల దేశ సరిహద్దు అయిన లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతములో భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీ లో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటము చేసి 10 మంది జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు 21 న "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం"

జరుపుకుంటున్నామని, ఇటీవలే భారత ప్రభుత్వము అక్టోబరు 21వ తేదీని "నేషనల్ పోలీస్ డే " గా ప్రకటించిందని తెలిపారు.

మన దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో, అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారని, అదే విధంగా మన సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో మన పోలీసు సోదరులు విధినిర్వహణ చేస్తూ ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి కంకణబద్ధులై అమరులౌతున్నారన్నారు. వారి యొక్క త్యాగనిరతి నిత్య స్ఫూర్తిదాయకమని, విధినిర్వహణలో భాగంగా పోలీసు శాఖలో పనిచేసే మనందరికి ఉత్తేజాన్ని ఇవ్వాలని, వారు భౌతికంగా మృతి చెందినా, మన హృదయల్లో చిరస్మరణీయులుగా వున్నారని తెలియజేస్తూ ఈ రోజు "నేషనల్ పోలీస్ డే" గా జరుపు కుంటూ వారి బలి దానానికి "సెల్యూట్" చేద్దామన్నారు.

సరిహద్దులను కాపాడే సైన్యంతో పోల్చుకుంటే సమాజంలో అంతర్గత శాంతిభద్రతలను కాపాడే పోలీసుల విధినిర్వహణ క్లిష్టంగా మరియు ప్రాణాంతకంగా తయారై పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాగా తయారయిందనే విషయం మనందరికీ తెలిసిందేనని, అందుకే విధినిర్వహణలో భాగంగా మనము అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినా వాటిని ఓర్చుకొని సమాజంలో ప్రతిఒక్కరు మనల్ని మెచ్చుకునేలా వ్యవహరిస్తూ ఆడుగు ముందుకు వేయవలసి వుంటుందని, మనదేశంలో ఈ సంవత్సరము శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై విధినిర్వహణలో 216 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారన్నారు. ఆ మృతవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులు అర్పించి, నేటి మననిశ్చింత జీవనం వారి అవిశ్రాంత త్యాగఫలం కారణమని అందుకే ఆ అమరులను స్మరించుకుందామన్నారు.

అమరులైన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమరుల క్రమశిక్షణ, ఆశయాలను మనమందరం ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు.

గతంలో ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు 1.కీర్తిశేషులు శ్రీ అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ ఐ.పీ.ఎస్., గారు 2.కీర్తిశేషులు శ్రీ లేళ్ళ శంకర్ జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 3.కీర్తిశేషులు శ్రీ మోటా ఆంజనేయులు జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 4.కీర్తిశేషులు కె.వి ప్రశాంతరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 5.కీర్తిశేషులు శ్రీ చప్పిడి వెంకట రత్నం ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ 6.కీర్తిశేషులు శ్రీ ఎస్ కె మహమ్మద్ రఫీ కానిస్టేబుల్ 7.కీర్తిశేషులు శ్రీ ఈ.పవన్ కుమార్ కానిస్టేబుల్ లను త్యాగాలను ఎస్పీ గారు కొనియాడారు.

మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖల ఆర్థిక చేయూత

ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు కుటుంబ సభ్యులతో మంత్రి గారు మాట్లాడి వారికి బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన యన్.నెమిలి రెడ్డి యొక్క సతీమణి రాధ, జి.శివ ప్రసాద్ యొక్క సతీమణి స్వర్ణ కుమారి, SK.అబ్దుల్ రహీమ్ యొక్క సతీమణి షాహినా, యస్.రవి యొక్క సతీమణి మల్లేశ్వరి యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల కార్పస్ ఫండ్ చెక్కులను మంత్రి గారి చేతుల మీదగా అందచేసినారు.

ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా  ప్రాణాలను కోల్పోయిన *216* మంది పోలీస్ బలగాల సిబ్బంది యొక్క పేర్లులను అడిషనల్ ఎస్పీ  *(అడ్మిన్)* శ్రీ.నాగేశ్వర రావు గారు ఈ కార్యక్రమములో చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించినారు.

అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అమరవీరుల ర్యాలీలో మంత్రి గారు, జిల్లా జడ్జిగారు, జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు మరియు ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ  ర్యాలీలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఉప రవాణా శాఖ కమిషనర్ శ్రీమతి అర్.సుశీల, ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, డాక్టర్లు, సీఐలు, *RI*లు ఎస్సైలు,అమర వీరుల కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



















SAM



అమర్